## కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డును అందుకున్న కేజీబీవీ ఇంటర్ విద్యార్ధిని దుర్గాభవాని



యాడికి, జూన్ 9 అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామ సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఎం దుర్గాభవాని 1000 కి 967 మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి నిర్మల తెలిపారు. సోమవారం దుర్గా భవాని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మరియు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డుతో పాటు 20 వేల చెక్కును అందుకున్నదని తెలిపారు. షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన దుర్గాభవానిని ప్రత్యేక అధికారి నిర్మల మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

## మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ




యాడికి, జూన్ 9 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సిబ్బంది మలేరియా వ్యతిరేక మాసవోత్సవంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరమేష్ మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందని అంటువ్యాధులు ప్రజలకు సోకకుండా వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా అనేది చలి, విపరీతమైన జ్వరంతో కూడుకున్న వ్యాధి అని దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని, వర్షాకాలంలో దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి, సిహెచ్ఓ జుబేదా, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, మద్దిలేటి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న స్టార్ పారడైజ్ హైస్కూల్ విద్యార్థి



యాడికి, జూన్ 9 (అనంత ప్రభ)

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థి తేజ సోమవారం అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులమీదుగా షైనింగ్ స్టార్ ప్రశంశాపత్రాన్ని, రూ. 20వేల రూపాయల చెక్కును అందుకున్నాడు. స్టార్ పారడైజ్ హైస్కూల్ విద్యార్థికి షైనింగ్ స్టార్ ప్రశంసా పత్రం రావడంపై పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, ఇలాహి, రంగ హర్షం వ్యక్తం చేశారు. షైనింగ్ స్టార్ అందుకున్న విద్యార్థి తేజను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



యాడికి, జూన్ 9 (అనంత ప్రభ)

కడుపునొప్పి తట్టుకోలేక ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాడికి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి కాలనీలో బొలెరో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న మహబూబ్ బాషా గత కొంతకాలంగా కడుపునొప్పి తట్టుకోలేక పలు ఆసుపత్రులకు వెళ్లి చికిత్స తీసుకున్నప్పటికీ నయం కావడం లేదని మనస్థాపం చెందిన మహబూబ్ బాషా సోమవారం తెల్లవారుజామున ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరి వేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేపట్టారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ ఆర్ఎం కు వినతి పత్రం - కార్మిక పరిషత్ రీజినల్ కమిటీ అనంతపురం




ఉరవకొండ, జూన్ 9 (అనంత ప్రభ)

అనంతపురం రీజనల్ పరిధిలోని సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ సోమవారం కార్మిక పరిషత్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ ఎం కు వినతిపత్రం సమర్పించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ దృష్టికి యూనియన్ నాయకులు రాత మూలకంగా తెచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్మిక పరిషత్ జిల్లాఅధ్యక్షులు వి వాసుదేవరెడ్డి,రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమర రాధాకృష్ణ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడి ఆంజనేయులు ,ప్రచార కార్యదర్శి జి పరమేశ్వర్,రీజనల్ కోశాధికారి ఎం రవి తదితరులు ఉన్నారు.

## యోగాంధ్రపై అవగాహన ర్యాలీ







యాడికి, జూన్ 9 (అనంత ప్రభ)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పిలుపుమేరకు యాడికి మండల కేంద్రంలో యోగ పై అవగాహన ర్యాలీ నిర్వహించామని మండల అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని కోన రోడ్డు సర్కిల్ నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి యోగ పై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీర్రాజు మాట్లాడుతూ యోగా ఆరోగ్యం కోసం చాలా ఉపయోగకరమైన వ్యాయామం అని ఇది శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని యోగా ద్వారా ఒత్తిడి తగ్గుతుంది మనసు ప్రశాంతంగా ఉంటుందని మరియు రోగనిరోధక శక్తి పెరుగుతుందని యోగ యొక్క ప్రత్యేకత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఏవో నాగేశ్వర్ రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, లక్ష్మేంద్ర, రామ్ సతీష్ గురు రమేష్ రెడ్డి, హాజీ, శోభారాణి, ఇంద్ర తదితర రెవెన్యూ, మండల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## కూడేరు విద్యార్థులకు సైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో అవార్డులు పంపిణీ




కూడేరు, జూన్9 (అనంతప్రభ)

జిల్లా కేంద్రంలోని జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా స్థాయి సైనింగ్ స్టార్స్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంజరిగింది, ఈ కార్యక్రమంలో కూడేరు మండలం నుండి నలుగురు విద్యార్థులు అవార్డులను పొందడం జరిగినది,ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన మండల స్థాయి టాపర్లను గుర్తించి ఒక్కొక్కరికి ఇరవై వేల నగదు ప్రోత్సాహం,సర్టిఫికెట్ను సోమవారం అందజేయడం జరిగింది,గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఎన్ డి ఏ కూటిమి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం ప్రభుత్వం తీసుకువచ్చింది అని తెలియజేశారు.కూడేరు ఉన్నత పాఠశాల నుండి ఈడిగ గాయత్రి ,,మాసుల జాహ్నవి. అలాగే కరుట్లపల్లి ఉన్నత పాఠశాల నుండి కుమ్మెత జయసూర్య రెడ్డి, నొస్సం నికిత, ఈ నలుగురు విద్యార్థులకు ఈ అవార్డులు అందుకున్నారు,వీరిని ఆయా పాఠశాలప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయికృష్ణాఅభినందించారు.

## గిరిజన విద్యార్థిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి
- నేడు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై హోం మంత్రి స్పందించాలి



కూడేరు, జూన్ 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలో నిన్న కూడేరు మండలంలో మణిపాల్ స్కూల్ వెనుక ఒక గిరిజన యువతని కొంతమంది దుండగులు ముఖంపై యాసిడ్ పోసి చంపేసినారు. దారుణమైన సంఘటన ఇటీవల కాలంలో దళిత గిరిజన యువతలను టార్గెట్ చేస్తూ అత్యాచారాలు చేస్తూ క్రూరంగా చంపడం జరుగుతుంది. ప్రభుత్వము ఇలాంటి చర్యలను అడ్డుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. పోలీసులు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ మిస్సింగ్ కేసు కింద కేసులు నమోదు చేస్తున్నారు. అయితే బాధితులు స్టేషన్కు వచ్చిన వెంటనే నిందితుల యొక్క ఫోన్ నెంబర్లు లొకేషన్ ల ద్వారా ఆచూకీ కనుక్కొని ఉంటే ఒక ప్రాణం బ్రతికి ఉండేదేమో అని సందేహం కలుగుతుంది. తన్మయ అనే అమ్మాయిని చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. సాకే చిరంజీవి డిమాండ్ చెయ్యడం జరిగింది.


## పయ్యావుల బ్రదర్స్ చొరవతో త్రాగునీటి కోసం ప్రత్యేక చొరవ



కూడేరు, జూన్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామం నందు గత 20 రోజులుగా త్రాగునీటి ఇక్కట్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిన విషయం తెలిసినదే, త్రాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టిన తర్వాత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందన లేకపోవడంతో, గ్రామ ప్రజలు నీటి ఎద్దడిని నివారించడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి త్రాగు నీటి కోసం సోమవారం బోరు వేయడం జరిగినది, నీరు పుష్కలంగా బయటికి రావడంతోగ్రామ ప్రజలు గంగా దేవికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, వెంటనే ప్రత్యేక పైప్లైన్ల ద్వారా నీటిని గ్రామ ప్రజలకు తక్షణమే అధికారులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులను కోరారు.. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్ నాగదివ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు పోల మహేష్, వీరుపాక్ష, వీరబద్ర, పాల వెంకటేష్, ధనుజయ తదితరులు పాలుగోన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తక్షణమే రైతులకు 20వేలు ఇవ్వాలి




యాడికి, జూన్ 9(అనంత ప్రభ)

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం ఇరవై వేలు ప్రభుత్వము తక్షణమే ఇవ్వాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకట్రాముడు యాదవ్, సిపిఐ నాయకులతో కలిసి యాడికి మండల తహసిల్దారు ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మరియు సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు అన్నదాత సుఖీభవ కింద తక్షణమే 20000 రూపాయలు ఇచ్చి 90 శాతము సబ్సిడీతో కల్తీ లేని విత్తనాలు ఐదు ఎకరాలకు సరిపడా విత్తనాలు అందించాలని, కౌలు సాగు చేసే రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా వర్తింపచేయాలని, రైతులందరికీ పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలని, బంగారు, పంట రుణాలకు వడ్డీ మాత్రమే కట్టించుకొని బ్యాంకర్లు రెన్యువల్ చేయాలని మొదలైన వాటిని రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ యాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దే రాముడు, సిపిఐ నాయకులు గరిడీ శివన్న తదితర రైతు సంఘం నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు

## కమ్మూరులో విత్తన వేరుశెనక్కాయలు పంపిణీ



కూడేరు, జూన్ 9 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామ సచివాలయం నందు రైతులకు రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వం సబ్సిడీ విత్తన వేరుసెనగకాయలు సోమవారం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రైతులు ప్రతి ఒక్కరూ రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాల్సిందిగా అగ్రికల్చర్ సిబ్బంది ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎక్కులూరిచిన్న రంగారెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు పెనకచర్ల ఎర్రిస్వామి. రైతు సేవ కేంద్ర సిబ్బంది, సచివాలయం సిబ్బంది అరవకూరు కమ్మూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ స్థలమును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి




ఉరవకొండ, జూన్ 9 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణం ఉరవకొండ పొలం సర్వే నంబర్ పంచాయతీ స్థలమును 538 నందు 3.57 ఎకరాల భూమి ఎల్పీ నెంబర్ 77/96 హైదరాబాద్ లేఔట్ గావించబడినది. లేఔట్ నందు హైదరాబాద్ లేఔట్ ప్రకారం ప్రజాప్రయోజనాల కొరకు ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ వారికి 36 సెంట్ల భూమిని మేజర్ గ్రామపంచాయతీ వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చియున్నారు. గ్రామపంచాయతీ వారు అక్కడ అక్కడ నోటీసు బోర్డు కూడా ఏర్పాటు చేసి యున్నారు.కానీ గత మూడు రోజుల క్రిందట రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్కడ ఉన్న బోర్డును అక్కడ ఏర్పాటు చేసిన బోర్డును పీకి వేసి ట్రాక్టర్లతో భూమి మొత్తం చదును చేశారు. కావున తాసిల్దార్ ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి మేజర్ పంచాయతీ స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం. రామాంజనేయులు, రవి కోరుతున్నారు.

## గర్భస్థ లింగనిర్ధార పరీక్షలు నేరం



కూడేరు, జూన్ 9 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో గర్భస్థ లింగనిర్ధార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎం డి షఫీ మాట్లాడుతూ కొంతమంది గర్భస్థ లింగనిర్ధార కోసం స్కానింగ్ నిర్వహించి కడుపులో ఉన్నది ఆడశిశువు అని నిర్ధారణ చేసుకొని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది చట్టవ్యతిరేకమైన చర్య అని దీనికి ప్రోత్సాహించిన వారికి మరియు నిర్వహించిన వారికి శిక్ష మరియు జరిమానా తప్పదని హెచ్చరించారు.

అలాగే కొంతమంది తమ పిల్లలకు సరైన వివాహ వయస్సు రాగానే బాల్య వివాహాలు చేస్తున్నారని అమ్మాయికి18 సంవత్సరాలు అబ్బాయికి21 సంవత్సరాలు నిండిన తరువాతే లేకుంటే బాల్యవివాహాల నిరోధక చట్టం ప్రకారం శిక్ష మరియు జరిమానా విధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరవైజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థికి సన్మానం




ఉరవకొండ, జూన్ 9 (అనంతప్రభ)

అనంతపురం జిల్లాలో జి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్న షైన్ స్టార్స్ కార్యక్రమంలో మంత్రి సునీత, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా పదవ తరగతి అత్యధిక మార్కులు సంపాదించిన గాయత్రి వైష్ణవి 582 మార్కులతో చిన్ను ముష్టూర్ మోడల్ స్కూల్ నందు బాలికలలో ప్రథమంగా ఉత్తీర్ణ అయినందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన షైన్ స్టార్ కార్యక్రమం నందు మెడల్ సర్టిఫికెట్ మరియు నగదు బహుమతి చెక్క జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా చేతులు మీదుగా తీసుకుంటున్న గాయత్రి వైష్ణవి. ఈ కార్యక్రమం నందు తల్లిదండ్రులు గాజుల శ్రీనివాసులు దాసరి అనంతలక్ష్మి మరియు మోడల్ స్కూల్ విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తపరిచినారు

